జూన్ 19-27 వారాహీ నవరాత్రులు

సంచిక - 10 | జూన్ 2023

# గురువాణి

శ్రీవిద్యా జ్ఞాన పీఠం ఆధ్యాత్మిక మాస పత్రిక



**మందిరాలు**

శ్రీ కాళికాంబాళ్ ఆలయం

**శ్రీవిద్యా సాధన**

బాలా ఉపాసన

**గురువాణి**

నైవేద్యం ఎందుకు పెట్టాలి ?

**ప్రశ్నలు సమాధానములు**

దేవాలయాలకు ఎందుకు వెళ్ళాలి?



# శ్రీ మహా కాళీ ధ్యానం

ఖడ్గం చక్ర గదేషు చాప పరిఘాన్ శూలం భుశుండీం శిరః
శంఖం సందధతీం కరైస్త్రినయనాం సర్వాంగ భూషావృతామ్ ।
నీలాశ్మద్యుతిమాస్య పాద దశకాం సేవే మహాకాళికాం
యామస్తౌత్ స్వపితే హరౌ కమలజో హంతుం మధుం కైటభమ్॥

# గురువాణి

విషయ సూచిక

**గురువాణి ఆధ్యాత్మిక మాస పత్రిక**
సంపుటి -1 సంచిక - 10, జూన్ 2023,
31 పేజీలు

**గురువాణి** డిజిటల్ తెలుగు మాస పత్రిక, శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్ వారిచే ముద్రించబడినది.

గురువాణి సమాచార పత్రిక ను అందరికీ షేర్ చేయడం, యూ ట్యూబ్ ఛానల్ మరియు ఫేస్ బుక్ పేజి లలో చేరడం ద్వారా పీఠం యొక్క కార్యక్రమాలలో మీరు భాగస్వాములు కావచ్చును.

Subscribe Newsletter | Follow on Facebook | Subscribe YouTube

©Srividya Learning Centre

**శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్**
(సౌందర్య లహరి యొక్క ఒక విభాగము)

#69, 6th Cross Street, Girinagar Phase I,
Bengaluru, K A 560085, India.

srimeru999@gmail.com

+91 8088256632

www.srimeru.org

| ఈ సంచికలో | పేజీ |
|---|---|
| **కవర్ పేజీ చిత్రము** శ్రీ మహా కాళీ | |
| **ధ్యానం** శ్రీ మహా కాళీ ధ్యానం | 02 |
| **గురువాణి** నైవేద్యం ఎందుకు పెట్టాలి ? | 04 |
| **శ్రీ విద్యా జ్ఞాన పీఠము సమాచారం** | 06 |
| **శ్రీవిద్యా సాధన** శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ఉపాసన | 08 |
| **శ్రీవిద్యా మందిరాలు** శ్రీ కాళికాంబాళ్ ఆలయం, చెన్నై | 10 |
| **నివారణోపాయములు** పిల్లలు తల్లిదండ్రుల మధ్య సంబంధ బాంధవ్యాలు | 14 |
| **ప్రశ్నలు – సమాధానములు** | 19 |
| **సాధకుల అనుభవాలు** | 21 |
| **బాలల విభాగము** | 22 |
| **శ్రీవిద్య తరగతుల వివరాలు** | 25 |
| **రాబోయే కార్యక్రమాలు / జరిగిన కార్యక్రమలు** | 26 |
| **కాల నిర్ణయ పట్టిక** | 29 |
| **చివరి పేజీ చిత్రము** హనుమాన్ | |



# గురువాణి

గురూజీ సందేశము

# నైవేద్యం ఎందుకు పెట్టాలి ?

**శ్రీ గురు కరుణామయ** (గురూజీ ప్రవచనాల నుండి)

**శ్రీ మాత్రే నమః**

అంతా భగవంతుని సృష్టే అయినప్పుడు, నైవేద్యం ఎందుకు పెట్టాలి? పెట్టఖ్ఖర్లేదు. నిజంగా అంతా భగవంతుడే చేస్తున్నాడు, నేను అన్న ప్రమేయం లేదు. నేను అన్న భావం లేనప్పుడు, ప్రవృత్తి నుంచి నివృత్తిలోకి వెళ్లి పోతాడు. ప్రవృత్తి అంటే కర్మలు చేయడం. కర్మలు ఎందుకు చేస్తూ ఉంటాం?

నేను అన్న భావం. నేను, నాది. ఈ భావం ఉండడం చేతనే సంసారం ఏర్పడుతోంది, ప్రపంచం ఏర్పడుతోంది. ఒక్క నేను తీసేస్తే... చాలా సులభం చెప్పడం. కానీ దుర్లభం. "సుదుర్లభా!" అది తీసేస్తే కర్మలు అన్నీ పోయి నివృత్తిలోకి వెళ్ళిపోతారు. కానీ, ఉపాసనలో ఉన్నవాళ్లు, ముందుగా ద్వైతంలో ఉంటారు కాబట్టి, తమ ప్రేమని భక్తిని వెలుపరుచుకోవడానికి కొన్ని కొన్ని ఉపాధులు select చేసుకున్నారు. ఇప్పుడు మనం ఉన్నామండీ. తల్లి తండ్రులకి ఒక పండగ వచ్చిందనో ప్రతి రోజునో, బట్టలు పెట్టడమో, giftలు కొనివ్వడమో అన్నీ చేస్తూ ఉంటాం.

ఎందుకు చేయాలి? అంతా వాళ్ళే ఇచ్చారు కదా. అసలు జన్మని ఇచ్చింది వాళ్ళు, చదువును ఇచ్చింది వాళ్ళు, అంతా వాళ్ళిచ్చిందే అయినప్పుడు, మళ్ళీ నేను వాళ్లకి ఇవ్వడం ఎందుకు? ఆ రూపేణా నా కృతజ్ఞత తెలుపుకోవడం. పూజ అన్నది thanks giving అంటాం, నైవేద్యం. అందుకే, "నాలుగు కళ్ళు రెండైనాయి, రెండు మనసులు ఒకటైనాయి, ఉన్న మనసును నీకు అర్పణ చేసి, లేని దానిని అయినాను, ఏమి లేని దానిని అయినాను." అని ఒక పాట ఉంది. Cinema పాటలు చెప్పడంలోనే ఆధ్యాత్మికత ఉందని నమ్మిన వాడిని నేను.

అందులో ఏమిటి అవుతుంది? నాదంటూ ఏది లేదు. అన్నీ నీవే. కొబ్బరికాయ నీదే, చక్కర పొంగలి నీదే, అన్నీ నీవే కదా! నావి కాదు. నువ్వు ఇచ్చింది, అన్న భావనయే అసలు నైవేద్యం. అసలు నైవేద్యం అంటే ఏమిటి? నేను ఎన్ని పెట్టాను? ఎనిమిది నైవేద్యాలు, తొమ్మిది నైవేద్యాలు పెట్టుకున్నాను అంటే అది నైవేద్యం కాదు. ఏదైనా, "ప్రపంచంలో కనిపించే ప్రతీది నువ్వు ఇచ్చిందే. చివరికి నా దేహము, నా ప్రాణము అన్నీ ఇచ్చిందే. కాకపోతే, నాది అన్నదానికి దగ్గరగా ఉన్నది ఏమిటంటే, నన్ను నేను ఆత్మార్పణం చేసుకోవడం. నన్ను నేను నీకు అంకితం ఇస్తాను. నా ఆలోచనలు నీకు అంకితం ఇస్తాను". ఇది నిజమైనటువంటి నైవేద్యం. ఉన్నతమైన సాధన చేసుకున్నప్పుడు, ప్రతీదీ బ్రహ్మార్పణం.

"బ్రహ్మామి బ్రహ్మండో బ్రహ్మణః ....." తినడం కూడా నీకోసమే తింటున్నాను. అసలు ఏమి లేదు. నువ్వే తింటున్నావు, నువ్వే వండుతున్నావు. నీ భావన నైవేద్యం. ఇంకా చెప్పాలంటే, నవావరణ పూజలో, "శివశక్తి

# గురువాణి

## గురూజీ సందేశము



సామరస్యం ఇతి నైవేద్యం కల్పయామి నమః” భార్యాభర్తలు ఇద్దరు ఆనందంగా ఉండటం. ఇద్దరిని కలిపిందండి ఆవిడ. మనం ఎన్ని జాతకాలు చూసుకున్నా, ముహూర్తాలు పెట్టుకున్నా అసలు నాయకురాలు ఆవిడే. పైన కూర్చునుంది. ఆవిడ కలిపింది. తన పిల్లలు సంతోషంగా ఉంటే సంతోషించేది తల్లికానీ, తిట్టుకుంటూ కొట్టుకుంటూ దెబ్బలాడుకుంటూ, ఎన్ని పూజలు చేసినా, ఎన్ని నైవేద్యాలు పెట్టినా ఆవిడకి ఏమి తృప్తి ఉంటుందండి?

నిజంగా, పూజ అన్నదే గుణంతో సంబంధించింది. ఒక విగ్రహంపెట్టి, అందులో ఆవాహన చేస్తే, అందులోకి మూడు గుణాలు వచ్చేస్తాయి. నువ్వు ఏ విగ్రహం లేకుండా అంతర్ముఖంగా ఆరాధించినప్పుడు, గుణాతీత, నిర్గుణంలోకి వెళ్ళిపోతావు. కానీ మూర్తిలో ఉన్నప్పుడు గుణం వస్తుంది. అంచేత ఆ తల్లికి, ఈ భార్యాభర్తలు దెబ్బలాడుకోకుండా ఒకళ్ళనొకళ్ళు గౌరవించుకుంటూ ఆనందంగా ఉంటే, అంతకు మించిన నైవేద్యం లేదని చెబుతుంది పరశురామ కల్పసూత్రం. మరి చేస్తున్నామా?

నువ్వు ఇచ్చిన భర్త, నువ్వు ఇచ్చిన భార్య నువ్వు ఇచ్చింది జీవితం. ఆనందంగా గడుపుతాను. ఏ complaints లేవు, ఏ ఫిర్యాదులు లేవు, ఏ కోరికలు లేవు. తృప్తిగా ఉంది. ఇటువంటి భావనతో జీవితాన్ని గడిపితే అది higher form of నైవేద్యం. ఏమి చేసినా సరే. అంటే పూజలో మనం “పూజ! పూజ!” అని, దానిమీదే focus చేస్తున్నాం. నేను అనేదేంటంటే, జీవితాన్నే పూజ కింద చేసుకోండి. దేహాన్ని దేవాలయం చేసుకోండి. కర్మలను ఉపచారము కింద చేసుకోండి. మాటలనే మంత్రాలు కింద చేసుకోండి. ఇది నిజమైన ఉపాసన. అప్పుడు ఏది నైవేద్యం కాదండి? అన్నీ నైవేద్యమే. నువ్వు chips తిన్నా నైవేద్యమే, మిరపకాయ్ బజ్జి తిన్నా నైవేద్యమే. ఏదైనా మంత్రమే.

అటువంటి స్థితిలో ఉండడం కోసమే ఈ నైవేద్యాలని మొదలెట్టి, వాళ్లు ఇచ్చింది మళ్ళీ ఆయనకే అర్పణ చేసి, ఒక తృప్తి, ప్రేమ భావాన్ని, భక్తి భావాన్ని వ్యక్త పరచడం కోసం, అది నైవేద్యానికి అర్థం. ఇంతకు మించి చెప్పినా చాలా పెద్దది అయిపోతుంది. ప్రశ్నలు కూడా కొంతమంది వేసినవి పెద్ద సత్యంగానికి సంబంధించినవి. Answer పూర్తిగా చెప్పాలంటే, సమయం, వినే ఓపిక కూడా మీకు ఉండాలి. నేను చెప్పుకుంటూ వెళ్ళిపోతూ ఉంటాను. నాకు సమయం దొరికినప్పుడల్లా ఇదే. అంచేత ఇది నా నైవేద్యం. అమ్మ గురించి మాట్లాడడం నాకు నైవేద్యం. అమ్మ గురించి జపం చేయడం నాకు నైవేద్యం. అంటే ఏమిటి? నాకు ఇచ్చినటువంటి ప్రాణశక్తి, నాకు ఇచ్చినటువంటి ఆయుష్షు, ఉచ్ఛ్వాస నిశ్వాసలో ఉంటుంది ఆయుష్షు, అంతేకాని అరవై ఏళ్ళు, డబ్బై ఏళ్ళని కాదు. 72,000 సార్లో ఎంతో ఊపిరి పిలుస్తూ ఉంటాం అంటారుకదా. అలా calculate చేసుకుంటే, ఇన్ని ఉచ్ఛ్వాసాలు ఇన్ని నిశ్వాసాలు వీడికి ఉన్నాయని ఒక నిర్ణయం అయిపోతుంది.ఆ ఇచ్చినటువంటి ప్రాణాన్ని జీవితాన్ని అమ్మకి వినియోగించడం నైవేద్యం.

అమ్మ సేవలో, అమ్మ అంటే మళ్ళీ విగ్రహం కాదండోయ్! విగ్రహానికి మాత్రమే కాదు. ప్రపంచానికి వినియోగించడం. సంసారానికి వినియోగించడం. ఎక్కడా ప్రతిఫలాపేక్ష లేకుండా చేయడం. “నేను ఎందుకు చేయాలి? నేనే కష్ట పడుతున్నాను సంసారంలో!” అని అనుకోకుండా, ఏదొచ్చినా సరే, ఓర్పుతో సంసారం నెట్టుకొస్తే అది నైవేద్యమే. ప్రతి నెలా societyకి సమాజానికి ఏదైనా సేవ చేస్తే అదీ నైవేద్యమే. నైవేద్యం అంటే అరటిపండు కాదు. నాకు ఇచ్చినటువంటి ప్రాణశక్తిని నాకు ఎవరైతే ఇచ్చారో వారికే వినియోగించడం నైవేద్యం.

**శ్రీ మాత్రే నమః**



# కాంచీపురంలో నిర్మించబడే శ్రీ విద్యా జ్ఞాన పీఠమునకు తోడ్పడండి!

**శ్రీ మాత్రే నమః**

అన్ని విద్యలలో కెల్లా గొప్పది శ్రీవిద్య అని చెప్పబడుతుంది. ఎందుకంటే, దీనిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకునే పద్ధతులు, అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇటువంటి శ్రీవిద్యను అందరికీ నేర్పేవారు కరువైపోవడమే కాదు, ఆ విద్యను శాస్త్రబద్ధమైన రీతిలో ఉపాసన చేయడానికి అనువైన ప్రదేశాలు కూడా తగ్గిపోయాయి. ఏ ఉపాసన అయినా ఏదైనా క్షేత్రంలో చేస్తే ఫలితం ఎక్కువగా ఉంటుందని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.

ఈ లోటును తీర్చడానికా అన్నట్లు సుప్రసిద్ధ శక్తి పీఠములలో ఒకటైన కాంచీపురంలో 9 ఎకరాల విస్తీర్ణంలో ప్రసిద్ధ శ్రీ విద్యా ఉపాసకులైన శ్రీ గురు కరుణామయ గారిచే ఒక శ్రీ విద్యా జ్ఞాన పీఠము నిర్మించబడుతున్నది.

ఇందులో, శ్రీ విద్య ప్రధాన దేవత అయిన రాజరాజేశ్వరి, సదాశివునిమీద ఆశీనురాలై, 9 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో భక్తులను అనుగ్రహిస్తుంది. అమ్మవారికి ఇరువైపులా 5 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో రాజశ్యామల, వారాహి దేవతలు భక్తులలో ఆకర్షణ శక్తిని పెంచి, వారిని వ్యతిరేక శక్తులనుండి (నెగెటివ్ ఎనర్జీ) కాపాడుతూ ఉంటారు.

అంతే కాదు. సంప్రదాయ రీతులలో విశాలంగా నిర్మించబడే యాగశాలలో అన్ని రకాల హోమ గుండములు, నిర్మాణం చేయబడతాయి. వీటితోబాటు, ఒక పెద్ద గోశాల, రెండు పుష్కరిణులు, వాటి చుట్టూ ఉపాసకులు కూర్చుని ధ్యానం చేసుకోవడానికి వసతులు, చిత్రాలలో చూపించిన విధంగా నిర్మించబడతాయి.

నక్షత్రవనం, ఔషధ వనాలతో పాటు, శాస్త్రములలో చెప్పబడిన శ్రీ విద్యా సాధనకు సంబంధించిన అన్ని పుష్ప,ఫల, పత్ర వృక్షములు 3 ఎకరాల స్థలంలో పెంచబడతాయి. ఈ వనంలో నడిస్తే, అనేక ఆరోగ్య సమస్యలు తీరడమే కాకుండా, గ్రహ సంబంధమైన సమస్యలు కూడా పరిష్కరించబడతాయి అని నమ్మకము.

వీటన్నింటితో బాటు, ఆసక్తి గల సాధకులు శాశ్వతంగా ఉండి ఉపాసన చేసుకోవడానికి, లేదా సంవత్సరంలో కొంత కాలం ఉండడానికి వీలుగా ప్రత్యేక వసతి గృహాలు నిర్మించబడతాయి.

కావున, భక్తులెల్లరూ ఈ బృహత్సంకల్పానికి దోహదపడుతూ, శ్రీవిద్యా ఉపాసకులకు మాత్రమే కాకుండా, పామర జనానికి కూడా ఉపయోగ పడే ఈ అద్భుత పీఠ నిర్మాణానికి ఇతోధికంగా విరాళాలు అందించి సహాయ పడవలసిందిగా వినమ్రంగా అర్థిస్తున్నాము.



# గురువాణి

శ్రీవిద్యా జ్ఞాన పీఠం

దాతలు దిగువ ఇవ్వ బడిన QR code ను scan చేసి, విరాళాలు శ్రీ విద్యా లెర్నింగ్ సెంటర్ యొక్క యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నందు జమచేయవచ్చును. మరిన్ని వివరములకు 8088256632, 9951998444, 8861858899 లలో ఏదైనా ఒక ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరు.

డొనేషన్ ఇచ్చెడివారు వారివారి చిరునామా ఇచ్చినచో అమ్మవారి ప్రసాదము పంపించగలము

BHARATQR

scan here to pay

SRI VIDYA LEARNING CENTRE

MID : 037244005530969 TID : 46573814

ME Helpdesk: 18602332332 / 022-40426060

mastercard.

512260004285258

BHIM RuPay

6100020042852602

VISA

4604901042852591

AXS-186494

AXIS BANK

# శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ఉపాసన



# బాలా ఉపాసన

ఏ దేవతనైనా ఉపాసన చేయటానికి ఆరు విభాగములు ఉంటాయి.

### 1. నిత్యపూజ

ప్రతి నిత్యము శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతకు షోడశోపచార పూజ చేయవలెను. పక్వాన్నములు, ఫలములు నైవేద్యము చేయవలెను.

### 2. జపము

శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా మంత్రము గురుముఖముగా దీక్ష తీసుకుని, ఆ మంత్రమును నిర్ణీత సమయములో 6 లక్షల మంత్ర జపము పూర్తి చేయవలెను.

### 3. తర్పణములు

బాలా తర్పణములు బాలా యంత్రమునకు గానీ, లేదా, నేరుగా రెండవ చక్రమునకు గానీ చేయవచ్చును.
గణపతి ప్రార్థన, ఆచమనము, ప్రాణాయామము యథావిధిగా చేసిన తరువాత, సంకల్పము చెప్పి, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా తర్పణములు విధివిధానముగా 444 తర్పణములు చేయవలెను.

### 4. హోమము

లఘు హోమ విధి అనే పేరుతో గతంలో వివరించబడిన హోమ విధానములో సంకల్పము, హోమదేవత మంత్రములను మార్చుకుని, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా హోమం నిర్వహించవలెను. యథావిధిగా, గురువుకు రెండు ఆహుతులు, గణపతికి నాలుగు ఆహుతులు, ప్రధాన హోమదేవత అయిన శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతకు మూలమంత్ర సహితంగా 108 ఆహుతులు సమర్పించవలెను.

### 5. మార్జనము

శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా మంత్రముతో తర్పణ జలమును మార్జనము చేసుకొన వలెను (అనగా, పుష్పముతో తన మీద చల్లుకోవలెను).

### 6. బ్రాహ్మణ భోజనము

పై నాలుగు విభాగములు పూర్తి అయిన తరువాత, బ్రాహ్మణులకు భోజనము చేయించవలెను.

ఈ విధముగా శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ఉపాసన ప్రారంభించి, ప్రతి రోజూ, నిత్య పూజ, జపము, తర్పణములు నిర్వహిస్తూ, తరచుగా హోమము, మార్జనము, బ్రాహ్మణ భోజనములను నిర్వహించటం ద్వారా శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా అనుగ్రహమునకు పాత్రులు కాగలరు.

**శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ఉపాసన** సంపూర్ణ విధి విధానము **Srimeru.org** వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోచ్చు.


.

సంపుటి -1 సంచిక 10



చెన్నై
# శ్రీ కాళికాంబాళ్
ఆలయం

సంపుటి -1 సంచిక 10



# శ్రీ కాళికాంబాళ్ ఆలయం

**కాళీ దేవిని కాళికాంబాళ్ అని కూడా అంటారు. కాళీదేవి ఆది శక్తి యొక్క సౌమ్య స్వరూపం.పవిత్ర దేవత శ్రీ కాళికాంబాళ్ ఆలయం తమిళనాడులోని చెన్నై నగరం నడిబొడ్డున, జార్జ్ టౌన్ సమీపంలో ప్యారీస్ కార్నర్, తంబు చెట్టి వీధికి సమీపంలో ఉన్నది.**

ఇది దాదాపు 3000 సంవత్సరాల నాటి పురాతన దేవాలయం. ఈ ఆలయ అమ్మవారి వివరాలు మత్స్య, వామన, కూర్మ, లింగ మరియు భవిష్య పురాణాలలో ప్రత్యేకంగా పేర్కొనబడ్డాయి.

చరిత్ర ప్రకారం, పూర్వం ఈ ఆలయం సముద్ర తీరానికి చాలా దగ్గరగా ఉండేది. ఇది 1640 సంవత్సరంలో బ్రిటిష్ వ్యాపారులు కోరిన విధంగా స్థానిక ప్రజలు బ్రహ్మశ్రీ ముత్తుమారి ఆచారి మార్గదర్శకత్వంలో తంబు చెట్టి అనే ప్రముఖ వాణిజ్య వీధికి సమాంతరంగా వీధిలో ప్యారీస్ కార్నర్ (పాత జార్జ్ టౌన్)లో ఉన్న ప్రస్తుత ప్రదేశంలో ఆలయాన్ని నిర్మించారు.

ఆ రోజుల్లో దేవతను సముద్రతీరంలో ఉంచినప్పుడు ఆమె కఠినమైన, ఉగ్రమైన మరియు శక్తివంతమైన స్వభావం గలదని చెప్పబడింది. ఆది శంకరుడు కామాక్షి దేవిని శాంత స్వరూప (శాంత భంగిమ)లో ఆరాధన చేసిన తరువాత ఆమె స్వభావం మృదువుగా మరియు శాంత స్వరూపంగా మారింది.


కోట లోపలకు ఆలయం మార్చబడినందున, ఈ దేవతను "కోట్టై అమ్మన్" అని, స్థానిక మత్స్య కారులు అమ్మవారికి సింధూరాన్ని పూసి అర్చించడం వలన "చెన్నమ్మన్" అని పేర్లతో కూడా స్థానికులు కొలుస్తారు.

కాళికాంబాళ్ దేవిని **"నెయితాల్ కామాక్షి (సముద్రం మరియు ప్రక్కనే ఉన్న భూమి)"** అని కూడా పిలుస్తారు, కామాక్షి దేవి అన్ని జీవులకు తల్లి మరియు అత్యంత దయగలదిగా పరిగణించబడుతుంది. తనను విశ్వాసంతో పూజించే తన భక్తులకు ఆమె వరాన్ని ప్రసాదిస్తుంది.

1980వ దశకంలో 10 మీటర్ల ఎత్తైన రాజగోపురం నిర్మించబడింది. ఈ రాజగోపురం నిర్మాణం 1976 జనవరి 22న ప్రారంభమై 1983 జనవరి 21న పూర్తయింది. 2014లో మరి కొంత ఆలయ విస్తరణ జరిగింది.

ఆలయ ప్రవేశం తూర్పు దిశలో ఉన్నప్పటికీ, అమ్మవారి కూర్చున్న భంగిమ పశ్చిమ దిశలో ఉంది. ఈ ఆలయంలో తంబు చెట్టి వీధిలో తూర్పు ముఖంగా ఉన్న టవర్‌ను "గుణ వళి" అని పిలుస్తారు, దీని అర్థం నాణ్యమైన ప్రవేశం అని. కోట వీధికి సమీపంలో ఉన్న పశ్చిమ వైపు ఉన్న టవర్‌ను "కుడ వళి" అని పిలుస్తారు, అంటే కుండ ప్రవేశం అని అర్థము.

ఈ ఆలయంలో శ్రీ ఆదిశంకరులు శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. ఇందిర, కుబేరుడు, వరుణుడు మరియు విరాట్ పురుషుడు, విశ్వ కర్మ, వేదవ్యాస, పులస్త్య, పరాశర, అంగీరసుడు మరియు అగస్త్యుడు వంటి వివిధ దేవతలు, ఋషులు సందర్శించి, కాళికాంబాళ్ దేవి కృపను పొందారు.



*1980వ దశకంలో 10 మీటర్ల ఎత్తైన రాజగోపురం నిర్మించబడింది. ఈ రాజగోపురం నిర్మాణం 1976 జనవరి 22న ప్రారంభమై 1983 జనవరి 21న పూర్తయింది. 2014లో మరి కొంత ఆలయ విస్తరణ జరిగింది.*

ఈ దేవాలయంలో, ప్రధాన దేవతతో బాటు, సిద్ధి బుద్ధి సమేత శ్రీ మహాగణపతి, అఘోర వీరభద్రుడు, సుబ్రహ్మణ్య స్వామి, విరాట్ విశ్వ పరబ్రహ్మ, గాయత్రి, దుర్గ, దక్షిణామూర్తి మరియు ప్రత్యంగిరా దేవతలను కూడా ప్రతిష్ఠించినందువలన, ఈ దేవాలయం అత్యంత శక్తివంతమైన దేవాలయంగా ప్రసిద్ధి చెందినది.



ఇక్కడి పవిత్ర జలముగా సముద్ర జలమును పవిత్ర వృక్షముగా మామిడి చెట్టును పేర్కొనడం గమనించదగిన విషయం.

వివిధ పూజా పద్ధతులైన గాణాపత్యం, శైవం, వైష్ణవం, శాక్తం, కౌమారం మరియు సౌరం అనే ఆరు విభాగాలలో కాళికాంబాళ్ దేవిని పూజిస్తారు.

అంబాళ్,పైన ఒక చేతిలో పాశమును మరొక చేతిలో అంకుశమును, దిగువ కుడివైపు నీలోత్పల పుష్పాన్ని ధరించి, ఎడమ వైపు వరద హస్తమును కలిగి ఉన్నది. గర్భగృహములోని దేవత పశ్చిమాభిముఖంగా ఉండడం ఒక ప్రత్యేకత. ఇది క్షిప్ర ప్రసాదిని (ఆమె భక్తులకు శీఘ్రంగా వరాలను ఇచ్చేది)గా అంబాళ్ యొక్క శక్తిని తీవ్రతరం చేస్తుంది.

ప్రముఖ మరాఠా చక్రవర్తి శివాజీ మహారాజ్ గారు అక్టోబర్ 3, 1677 నాడు ఈ అమ్మవారిని దర్శించి పూజ చేసిన తరువాతే ఛత్రపతి శివాజీ అని పేరు పొందారు.









ఈ ఆలయంలో కాళీకాంబాళ్ అమ్మవారిని ఎవరైనా పూజిస్తే, కాంచీపురంలోని శ్రీ కామాక్షి అమ్మవారిని మరియు తిరువణ్ణామలైలోని శ్రీ అరుణాచలేశ్వరుడిని పూజించిన పుణ్యఫలం లభిస్తుందని, అది వారికి అద్భుతాలు చేకూరుస్తుందని నమ్ముతారు. అలాగే కాళికాంబళ్ దేవిని ప్రార్థించి, మీరు నివసించే మీ ఇంటి పూజ గదిలో దీపం వెలిగిస్తే మీరు కోరుకున్న అన్ని మంచి కోరికలను అమ్మ తీరుస్తుంది అని చెబుతారు.

అమ్మవారికి పసుపు అభిషేకం చేసిన తరువాత,ఆ అభిషేక జలాన్ని కొద్దిగా నీటిలో కలిపి సేవించడం ద్వారా సంతానం ఆశించే వారికి సంతానం కలుగుతుంది.

ఈ ఆలయంలో జరుపబడే ఉత్సవాలలో అతి ముఖ్యమైనది వసంతోత్సవము. దీనిలో పాల్గొనడానికి వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కార్తీక అమావాస్య కాళికాంబాళ్ దేవి జన్మ దినం కారణంగా చాలా విశేషమైన రోజు. ఈ రోజు మరియు ప్రతి నెల పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు నిర్వహిస్తారు.

**అమ్మవారిని దర్శించుకునే వేళలు ప్రతి రోజూ**
ఉదయం 6.00 గంటల నుండి 12.00 గంటల వరకు,
సాయంత్రం 4.00 గంటల నుండి 9.00 గంటల వరకు.

**చేరుకునే మార్గములు**:

విమాన మార్గము: దగ్గరలో ఉన్న విమానాశ్రయము చెన్నై విమానాశ్రయము. ఇక్కడి నుండి 11 కి.మీ. దూరంలో కాళికాంబాళ్ ఆలయం ఉన్నది.
రైలు మార్గము: దగ్గరలో ఉన్న రైల్వే స్టేషన్ – మన్నాడి. ఇక్కడి నుండి 10 నిముషముల కాలి నడక ద్వారా తొండైర్ పేట లో ఉన్న కాళికాంబాళ్ ఆలయాన్ని చేరుకోవచ్చును.

మెట్రో మార్గము – బ్లూ లైన్ మెట్రో. మెట్రో స్టేషన్ నుండి 17 నిముషముల కాలి నడక ద్వారా తొండైర్ పేట లో ఉన్న కాళికాంబా ఆలయాన్ని చేరుకోవచ్చును.



# పిల్లలు తల్లిదండ్రుల మధ్య మంచి సంబంధ బాంధవ్యాలు ఏర్పడి ఉండాలంటే ఏమి చెయ్యాలి?

**కలియుగంలో ఉన్నటువంటి ఒక లక్షణం ఏమిటంటే పిల్లలు చెప్పిన మాట వినకపోవడం. దానికి మంత్ర పూర్వకమైన పరిష్కారం అంటూ ఏమీ లేదు. కానీ తలిదండ్రుల జీవన విధానం మార్చుకోవడం వలన, చాలా వరకు మంచి ఫలితాలను రాబట్టుకోవచ్చును.**

పిల్లలు కొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి అంటే ముందు ఆ మంచి అలవాట్లు తల్లిదండ్రులకు ఉండాలి. ఉదాహరణకు పిల్లవాడు ఐదు గంటలకు లేచి చదువు కోవాలి అంటే ఆ తల్లిదండ్రులు నాలుగు గంటలకు లేవాలి. అంతే కానీ, "ఒరేయ్ లేచి చదువుకో" అని పిల్లవాడికి చెప్పి, తలిదండ్రులు ముసుగు పెట్టి పడుకుంటే, వాడు ఎలా చదువుతాడు? "అరవ కుండా శాంతంగా ఉండలేవా?" అని అరిచావు అంటే "శాంతమా! అది అంటే ఏమిటి? ఎక్కడా వినలేదే!" అని వాడు అనుకుంటాడు. ఎందుకంటే ఎప్పుడూ ఇంట్లో పెద్దవాళ్లు అరుస్తూనే ఉంటారు. అలా కాకుండా, ఒక ఆదర్శ తల్లిదండ్రులుగా మనం ఉండాలి. చిరంజీవులకు శాంతం అనే గొప్ప ఆయుధం మనం అందివ్వాలి.

మరొక సంగతి. ఏ విషయమైనా రెండు సార్ల కంటే ఎక్కువ చెప్పకూడదు. ఉదాహరణకు, పిల్లవాడిని, తలిదండ్రులలో ఎవరైనా "homework చెయ్యమ్మా" అన్నారు అనుకోండి, వారి స్వరం లో ప్రప్రథమంగా ప్రేమ ఉంటుంది. పిల్లవాడు చదువుకోవాలనే తాపత్రయం కూడా ఉంటుంది. కానీ, పిల్లవాడు "ఎప్పుడూ homework ఏ నా? లేదు. నాకు ఆడుకోవాలని ఉంది." అని గట్టిగా లేదా దురుసుగా సమాధానం ఇచ్చినప్పుడు, రెండవ సారి చెబుతారు "homework చెయ్యాలమ్మా!" గమనిస్తే ఇందులో స్వరం కొద్దిగా మారి ఉంటుంది. అప్పుడు కూడా కొద్దిగా ప్రేమగానే ఉంటుంది.

కానీ కొంచెం కోపం కూడా ఉంటుంది. ఈ కోపం వల్ల, పిల్లలు "లేదు, నేను హోమ్ వర్క్ చెయ్యను గాక చెయ్యను" అని అక్కడ నుండి వెళ్లిపోతారు.

అప్పుడు, సాధారణంగా తల్లిదండ్రులు గట్టిగా అరిచేసి "చదువుకోక పోతే అడుక్కుతింటావురా!" అని శాపనార్థాలు పెట్టి తిడుతూ ఉంటారు. మీరు నమ్మ లేని విషయం ఏమిటంటే తలిదండ్రులలో, ముఖ్యంగా తల్లి నోట - ఏ మాట వస్తే అది ఆ జీవికి తగులుతుంది. "అడుక్కు తింటావు!" అన్నారంటే ఆ జీవి ఈ జన్మలో కాకపోయినా మరో జన్మంలోనైనా అడుక్కుతింటాడు అది సత్యం. తల్లిని మించిన శక్తి లేదు.

ఇక్కడే తలిదండ్రులు, ఎక్కడ లేని శాంతం వహించి, "ఫరవాలేదు. ఇంకొక్క అయిదు నిముషాలు ఆడుకో. మరలా వస్తాను" అని, కాస్సేపు స్వయం విశ్రాంతి ప్రకటించుకోవాలి. మరలా అయిదు నిముషాల తరువాత, హోమ్ వర్క్ గురించి పిల్లవాడిని అడగాలి. అప్పుడు కూడా పిల్లలు దురుసుగా సమాధానం ఇచ్చినప్పటికీ, మరలా శాంతం వహించి, ఇందాకటి లాగానే, మరొక అయిదు నిముషాలు సమయం ఇవ్వాలి. ఇలా చెయ్యగా చెయ్యగా, ఆ పిల్లలలో మార్పు వచ్చి, ఒకరోజు తలిదండ్రుల దగ్గరకు వచ్చి, "ఇన్ని సార్లు నేను హోమ్ వర్క్ చేయను అని చెప్పినా మీకు కోపం రాదా. నన్ను క్షమించండి. ఇకమీదట మీరు చెప్పిన మాట వింటాను" అని పశ్చాత్తాప పడడం జరుగుతుంది.

ఇక్కడ ముఖ్యమైన విషయం గమనించవలసినది ఏమిటంటే, చదువు ఎలాగూ పాఠశాలలో నేర్పుతారు. తలిదండ్రులు ఇంట్లో పాఠశాల వాతావరణం తీసుకురావడానికి ప్రయత్నించకూడదు. అన్నిటికన్నా ముఖ్యమైనవి శాంతము, ఓర్పు వంటి మంచి గుణాలు నేర్పితే, అత్యుత్తమ పౌరులుగా తీర్చి దిద్దబడతారు.

ఒంటరితనం బాహ్యంగా కాదు మానసికంగా ఉంటుంది. పిల్లలు వాళ్ళ బాధ చెప్పుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. కానీ పెద్దవాళ్ళము అన్న ఒక అహంకారంతో వాళ్ళను నొక్కేస్తూ ఉంటాం.

వేదం ఏం చెపుతుంది అంటే ఐదు సంవత్సరాల వరకే వారు మనకి పిల్లలు. తర్వాత మనం వారికి హితులము. అంటే స్నేహితులు మాత్రమే. మన కడుపున పుట్టారు కనుక ఒకసారి చెప్పాలి బాగా చదువుకోమని. ఒకవేళ వాళ్ళు చదువుకోకపోతే, మన మాట వినకపోతే వాళ్ళు దుష్టులయ్యారు అన్న ఆలోచన పెట్టుకుని వాళ్ళకి దూరం అవుతూ ఉంటాము. ఏం చెప్పినా సరే కసురుకుంటూ ఉంటాం.

ఒకవేళ పిల్లలు చిన్నప్పుడు ఒక కలం విరగకొట్టారని కసురుకున్నాము అనుకోండి - వాళ్లు పెద్దగా అయ్యాక మనకి చెప్పకుండా ఒక అమ్మాయిని/అబ్బాయిని పెళ్లి చేసుకొని తీసుకు వచ్చి మన ముందు ఉంచుతారు. "నాకు ఎందుకు చెప్పలేదు?" అని మనము అడిగితే, "చిన్నప్పుడు కలం విరగ్గొడితేనే నన్ను తిట్టావు ఇప్పుడు ఏమంటావో అని చెప్పలేదు" అంటారు. అందుచేత పిల్లల్లో ఉన్న బాధ వాళ్లు బయటకి చెప్పుకోలేనప్పుడు. ఒంటరితనం ఎప్పుడూ ఉంటుంది.

ఇక్కడ తరాలలో ఉన్న అంతరం పెద్ద అడ్డుగోడ లాంటిది. పెద్దవాళ్ళం మన తరంలో లాగా ఆలోచిస్తాం, కానీ పిల్లలు ఈ తరం వాళ్లు. ఈ తరాల తేడా వల్ల, పెద్దవాళ్లు మంచి చెప్పినా, పిల్లల దృష్టిలో శత్రువు లాగా, వాళ్లంటే ఇష్టం లేని వాళ్లలాగా కనపడడానికి అవకాశం ఉన్నది.

పిల్లలు మన కర్మలను పరిపక్వము చేయడానికి పుట్టినటువంటి ఉపాధుల వంటి వారని మనం అర్థంచేసుకోవాలి. school లో rank రావాలి, ఫోటో వెయ్యాలి అని వాళ్లని ఇబ్బంది పెడుతున్నాము. ఒక రకంగా చూస్తే, మనమే వాళ్లలో ఒత్తిడి పెంచుతున్నాము. బాగా చదువుకోవాలి. ప్రయత్నాని చూడాలి కానీ, ర్యాంక్ లు చూసి వాళ్లను వేరే వారితో పోల్చి, వారి ఆత్మ విశ్వాసాన్ని దెబ్బ తీయకూడదు. వారి ఫలితాలను ఎప్పటికప్పుడు పొగుడుతూ, వారిని ఉత్తేజపరచాలి. వారు చదువులో వెనుకబడితే, వారికి తగిన సహాయం అందించడానికి ప్రయత్నించాలి. కేవలం విమర్శలకు మాత్రమే మనం పరిమితం కాకూడదు.

సెలవులు వచ్చాయి అంటే M CAT, B CAT అని రుద్ది రుద్ది, చదివిస్తున్నాము. ఆ జీవి ఎంత మానసిక వత్తిడికి గురి అవుతుందో గమనించాలి కదా?వారిలో అణచివేసిన భావోద్వేగాలు ఏమి అవుతాయి? వారు ఉద్యోగం సంపాదించుకున్న తరువాత product release అంటూ అదొక ఒత్తిడి, పెళ్లి అయిన తరువాత అది అంతా బయట పడుతుంది. వీటన్నింటికీ చివరి ఫలితం ఏమిటంటే, వివాహమైన కొద్ది రోజులకే విడాకుల కోసం కోర్టుకు వెళుతున్నారు.

ఇప్పటి వివాహ వ్యవస్థ కొంత చిక్కుల్లో ఇరుక్కోవడానికి కారణం, ఆ పిల్లల చిన్న వయసులో తలిదండ్రులు వారిని వత్తిడికి గురిచేయడం కూడా అని ఒక పరిశోధనలో కనుక్కున్నారు. కర్ణుడి చావుకి కారణాలు చాలా అన్నట్లు, వివాహ వ్యవస్థ ఛిన్నాభిన్నం అవడానికి కారణం మన విద్యా వ్యవస్థ, తలిదండ్రుల ఒత్తిడి మరియు పిల్లలపై టివిలు మరియు సినిమాలు వంటి ప్రసార మాధ్యమాల ప్రభావం.

“అనునయించి విషం తాగించవచ్చు కానీ భయపెట్టి పాలు తాగించ లేరు” అంటారు. తల్లి నుండి తండ్రి నుండి వాడు ఆశించేది కరుణ, నిబంధన రహిత ప్రేమ. పిల్లవాడు ఎలా ఉన్నా మీరు కరుణ కురిపించాలి. మీరు కఠినం గా ఉండటం వలన, వాడు బయటకు వెళ్లిన తరువాత ఏ చెడ్డ అలవాట్లకైనా బానిస అయ్యే అవకాశం ఉన్నది.

పిల్లలు చెప్పిన మాట వినాలి అంటే మొదటిది మనం చెప్పే విధానం లో ఉంటుంది. తరచూ మనం చెప్పే మాట వెనుక ఉన్న భావమే ఎదుటి వ్యక్తిని బాధిస్తుంది కానీ, మనం చెప్పిన మాట కాదు. తల్లి కూడా చిరునవ్వుతో “బంగారు తల్లీ! కొద్దిగా homework చేసేయి అమ్మా!” అంటే వింటారు కానీ కోపం గా “చెయ్యి!” అంటే వినరు.

మన ప్రవర్తన మార్చుకుని, మనం శాంతాన్ని ప్రదర్శితే, భావి తరాలు బాగు పడతాయి. అలా కాకపోతే, తలిదండ్రుల కోపం చూసి, “ఓహో! తండ్రి అంటే అలాగే ఉండాలేమో! తల్లి అంటే ఇలాగే ఉండాలేమో!” అని పిల్లలు అనుకోవడానికి అవకాశం ఉన్నది.వాళ్లకు తప్పు పట్టి లాభం లేదు. ఎందుకంటే, వారికెవరూ శాంతం గురించి చెప్పడం లేదు, స్కూల్ కి వెళితే వాళ్ళు లెక్కలు చెబుతారు, విజ్ఞానం చెబుతారు. కానీ శాంతము, సహనము, దయ, ప్రేమ ఎవరూ చెప్పడం లేదు. ఈ విషయాలు తల్లితండ్రులే చెప్పాలి.

పూర్వ కాలంలో చిన్న పిల్లలికి “చందమామ రావే! జాబిల్లి రావే!” అని పాట పాడుతూ అన్నం పెట్టేవారు. ఇప్పుడు మొబైల్ లో బొమ్మలు చూపిస్తూ పెడుతున్నారు, లోకం చాలా మారిపోయింది. వాళ్ళు కూడా కళ్ళు ఆర్పకుండా చూస్తూ ఉంటారు. మనోబలం ఉండదు. కనుక, తలిదండ్రులు, “నీవు తిన్నాక నీకు మొబైల్ నేను ఇస్తాను” అని చెప్పాలి. అక్కడ కఠినంగా కాకుండా ఖచ్చితంగా చెప్పాలి. కఠినత్వం వేరు ఖచ్చితత్వం వేరు. ఇలాగే సంయమనం గా ఉంటూ తల్లి తండ్రులు చెబితే, పిల్లలు ఖచ్చితంగా వింటారు.

బృహస్పతి మంత్రం అని ఒక మంత్రం “బృహస్పతే అతి అదర్యో అర్హా” అని ప్రారంభం అవుతుంది. దానిలో “పుత్ర పీడోపశాంతయే” అని ఉంటుంది.

**ఓం బృహస్పతే అతి యదర్యో అర్హాద్ద్యుమ ద్విభాతి క్రతు మజ్జనేషు**
**యద్దీద యచ్ఛవసర్త ప్రజాత తడస్మాసు ద్రవిణం ధేహి చిత్రమ్**

బృహస్పతిని ఈ మంత్రంతో పూజించడం వలన పుత్రుల వలన కలిగిన పీడని శాంతింప చేస్తుంది. “ఆ మంత్రం చదివితే పిల్లలు అందరూ మారిపోతారా?” అని కొందరు అనుకోవచ్చును. వాళ్ళు మారరు - మనం మారి వాళ్లకి సర్దుబాటు అవుతాము. ఇంతకాలం మనం తపన పడ్డాము. పిల్లలు మారితే మనకు సుఖం అని అనుకుంటున్నాము. కానీ పిల్లలకు మనము సర్దుబాటు అయితే ఇంక గొడవే లేదు కదా. ఆ రకంగా బృహస్పతి మంత్రం కూడా కొంతవరకు ఉపయోగపడుతుంది.

మరొక పరిష్కారం ఏమిటంటే, కౌమారీ మంత్ర జపం. కౌమారీ మంత్రము సంతానానికి సంబంధించినది.

**ఐం హ్రీం శ్రీం అం ఆం సౌః కౌమారీ మాత్రే లోభ నాశిన్యైనమః పాహిమాం రక్షమాం**

అన్న మంత్రాన్ని సదా జపం చేసుకుంటూ ఉంటే, మనలో మార్పు కలిగి, సంతానం వల్ల కలిగే ఇబ్బందులనుండి కొంతవరకు బయటపడే అవకాశం ఉన్నది.

కొంతమంది పిల్లలు మరీ ఎక్కువగా, ఉద్రేక పూరితమైన లక్షణాలతో ఉంటారు. దీనికి పరిష్కారం, కాషాయ రంగులో ఉన్న దుర్గా యంత్రం (దిగువ చూపించబడినది) ముద్రించి పిల్లల తలగడా క్రింద పెట్టాలి. లేదా, పరుపు క్రింద తల దగ్గర ఆ యంత్రం వచ్చేట్లు, లోపల త్రికోణం శరీరం వైపు ఉండేట్లు పెడితే ఆ యంత్రంలో ఉండేటటువంటి శక్తి వలన మెదడులోని తరంగాలు స్పందించి సాత్త్వికత కొంత వరకు అలవడుతుంది. పిల్లలు తప్పకుండా కొంతవరకు మారుతారు.

**దుర్గా యంత్రము**



వీటన్నింటికంటే ముఖ్యమైనది ఏమిటంటే, ఇంతకుముందు చెప్పినట్లు తలిదండ్రులు కూడా సాత్వికంగా వ్యవహరించాలి.

టూకీగా, ఈ సమస్యనుండి బయట పడేందుకు ఉపాయములు.

**1. పిల్లలకు చెప్పే విషయాలు ముందుగా మనం పాటించాలి.**

**2. తలిదండ్రులు అందరితో శాంతంతో ప్రవర్తించాలి. సంయమనంతో మాట్లాడాలి.**

**3. తలిదండ్రులు పిల్లలకు ఏవైనా జాగ్రత్తలు చెప్పేటప్పుడు, నెమ్మదిగా, అర్థం అయ్యే విధంగా చెప్పాలి.**

**4. ఏదైనా చేయమని చెప్పేటప్పుడు, రెండు సార్ల కంటే ఎక్కువ సార్లు చెప్పవద్దు. ఒకవేళ వినకపోతే, చెప్పే పద్ధతి మార్చి, ఇంకొంచెం విడమరచి చెప్పాలి.**

**5. ఐదు సంవత్సరముల వరకే పిల్లలుగా చూడాలి. ఆ తరువాతి వయసులో వారితో వ్యవహరించేటప్పుడు మిత్రులతో సమానంగా వ్యవహరించాలి.**

**6. బృహస్పతి మంత్ర పఠనం ద్వారా మీలో మార్పు కలిగి, పిల్లలకు మీరు దగ్గర అయ్యే అవకాశం ఉన్నది.**

**7. విలక్షణంగా ఉన్న పిల్లలలో మంచి లక్షణాలు రావడం కోసం, దుర్గా యంత్రాన్ని తలగడ కింద పెట్టాలి.**

**8. కౌమారీ మంత్ర పఠనం ద్వారా కూడా పిల్లల వల్ల కలిగే ఇబ్బందులు కూడా తొలగిపోతాయి.**



గురువాణి
ప్రశ్నలు - సమాధానములు

సంపుటి -1 సంచిక - 9

# భగవంతుడు సర్వాంతర్యామి అయినప్పుడు దేవాలయాలకు ఎందుకు వెళ్ళాలి?

ప్రశ్న:

"భగవంతుడు సర్వాంతర్యామి" అంటారు కదా! మరి అలాంటప్పుడు మనం భగవంతుడ్నిపూజించడం కోసం దేవాలయాలకి , పీఠాలకి వెళ్లాల్సిన అవసరం ఏమిటి? పీఠాలకి ఏమైనా ప్రత్యేకత ఉన్నదా?

గురూజీ సమాధానం:

సర్వాంతర్యామి, సర్వం ఖల్విదం బ్రహ్మ, ఇందుగలడు అందులేదని సందేహం లేదు ఎందెందు వెదికినా అందందే గలదు చక్రి సర్వోపగతుండు... ఇవన్నీ విన్నాం. కానీ కలియుగంలో ముఖ్యంగా ఇవన్నీఆచరణలో పెట్టడం చాలా కష్టం. అనుభవంలోకి రావడం ఇంకా కష్టం. అందువల్ల ఎంత సర్వాంతర్యామి అనుకున్నా కూడా అందరిలో దర్శించగలగటం కష్టమైన పని.

భగవంతుడిని మన పిల్లల్లో చూడాలి, భార్యలో చూడాలి, భర్తలో చూడాలి, పనిమనిషిలో చూడాలి, శూద్ర స్త్రీలో చూడాలి, ఆటో నడిపే వ్యక్తిలో చూడాలి....ఇలా అందరిలో చూడగలగాలి. ఎంత మంది చూడగలుగుతున్నారు? అలా చూడగలిగినప్పుడు నిజంగా దేవాలయానికి వెళ్ళవలసిన అవసరం లేదు. క్షేత్ర దర్శనం అసలే అవసరం లేదు. కానీ మనం ఈ మాయలో పడి కొట్టుకుంటున్నాము కదా! చండీ పాఠం లో చెప్తుంది కదా ఆవిడ “జ్ఞానినాం విజేతాంశ దేవీ భగవతీ బలదాకృశ్య మోహాయ మహా మాయా ప్రయచ్ఛతి” నువ్వు నేను కాదు, జ్ఞానులు, మహా మహా మునులు కూడా ఈ మహా మాయలో పడి కొట్టుకుంటుంటే ఆవిడ చూసి, ఆనందిస్తుంది. ఇది ఒక మహా మాయ. ఖేల అంటారు. ఆట.

అందుచేత ఈ దైనందిన జీవితంలో అనేక రకాలుగా తామసిక శక్తిలో మునిగి తేలుతుంటాం. ఎవరిమీద అయినా కోపగించుకున్నప్పుడు అది తామాసికం. దానివల్ల ఆధ్యాత్మికంగా పురోగమనం, తరువాత ప్రాపంచికంగా పురోగమనం ఇవన్నీ కూడా తగ్గుతూ ఉంటాయి. కనుక ప్రతి ఒక్కరూ ఆ శక్తి పునరుద్ధరణ చేసుకోవాలి. ఎవరమీదన్నా అరిచి కోపం ప్రదర్శించినప్పుడు ఆ శక్తి అంతా క్షీణించి బ్యాటరీ అయిపోయినట్టు అయిపోతుంది. అలాంటప్పుడు మళ్ళీ నేను రీఛార్జి చేసుకోవడానికి ఒక చోటికి వెళ్ళాలి. ఆ రీఛార్జి చేసుకునే ప్రదేశమే దేవాలయము, క్షేత్రము, పీఠము మొదలైన ప్రదేశాలు.

దేవాలయము లేదా క్షేత్రము లేదా పీఠ సందర్శనము ద్వారా మనకు శక్తి మరలా లభిస్తుంది. ఎందుకంటే అక్కడ వేరే చింతన లేదు. పొద్దున్న లేస్తే ఆ పూజారిగారు ఎప్పుడూ పూజ లోనే ఉంటారు. త్రికాల పూజలు చేస్తారు, నైవేద్యాలు పెడుతూ ఉంటారు, ఆ నామ ఘోష వినపడుతూ ఉంటుంది. జనాలు అందరూ "ఏడుకొండల వాడా! వెంకటరమణా! గోవిందా గోవిందా!" అంటూవుంటారు.. ఇదంతా కూడా వాయుమండలంలో నిక్షిప్తమై, ఒక సుగుణాత్మక శక్తితో ఆ ప్రదేశం అంతా నిండి ఉంటుంది. ఆ ఆధ్యాత్మిక శక్తిలో అందరూ కూడా తడిసి, మునకలేస్తారు.

కానీ అక్కడికి వెళ్ళినవాళ్ళు అందరికీ శక్తి వస్తుందా? దేవాలయానికి వెళ్ళినప్పుడు పాటించవలసిన నియమాలను పద్ధతి ప్రకారం ఆచరిస్తూ, సక్రమంగా దేవాలయ దర్శనం చేసుకున్నవాళ్ళకి దానికి తగిన ఫలితం ఉంటుంది. ఇంక ఇతర చింతనలేమి ఉండకూడదు. సంసారాన్ని దేవాలయాల దగ్గరకి పట్టుకురాకుండా, దైవ చింతన పైన ధ్యాస ఉంచుట వలన ఫలితం ఎక్కువగా లభిస్తుంది. మీరు జీవుడుగా పుట్టేరు, మీరు ఎవరో తెలుసుకోవాలి అనుకుంటున్నారు, అందుకోసం మీరు దేవాలయానికి వెళ్ళండి. ఇతర చింతన లేకుండా ఆ దేవాలయంలో ప్రదక్షిణ చేసుకుని, తరువాత అక్కడే కూర్చుని జపం చేసుకుంటే, నామస్మరణ చేసుకుంటే అక్షర లక్షలు అవ్వడానికి కూడా అవకాశం ఉంది.

ఇలా చేసుకున్నవాళ్ళకి కూడా, మళ్ళీ ఇంటికి వచ్చాక ప్రాపంచికం తప్పదు. అందరూ ప్రాపంచికం వదిలేసి హిమాలయాల్లోకి వెళ్ళిపోలేరు కదా! ఈ సంపాదించుకున్న శక్తిలో కించిత్ శక్తి సంసారం కోసం వినియోగిస్తూ జీవనం సాగించవచ్చును. ఏదో పిల్లవాడు హోంవర్క్ చెయ్యలేదు అనుకోండి, "ఏరా?ఎందుకు చెయ్యలేదు?" అని గట్టిగా అరుస్తూ ఉంటారు. ఇలాంటి చర్యల వలన మనం సంపాదించుకున్న శక్తి వినియోగం అయిపోతూ ఉంటుంది.

ఈ సంపాదించుకున్న శక్తిని చేతిలో కొంచెం మిగుల్చుకోవాలి. లేదా మరలా పొందడానికి, అనగా, రీఛార్జి చేసుకోవడానికి మనం ప్రయత్నించాలి. డబ్బు దాచుకోవడం అందరికి తెలుసు. కానీ ఈ ఆధ్యాత్మిక శక్తిని మిగుల్చుకోవాలి. అందుకోసం దేవాలయానికి వెళ్లడం శ్రేష్ఠం.

# శ్రీవిద్యలో నా ప్రయాణం

శ్రీ రాకేష్



**శ్రీ మాత్రే నమః**

నేను శ్రీవిద్య నేర్చుకోవడానికి సరైన గురువు కోసం నేను వెతుకుతూ ఉన్నాను. చాలామంది పద్ధతులు నాకు తృప్తిని కలిగించలేదు.

తరువాత యూట్యూబ్ లో శ్రీ గురు కరుణామయ గారి వీడియోలు చూడడం తటస్థించింది. ఆ వీడియోలలో గురువు గారు చెప్పే విషయాలు, చెప్పే పద్ధతి నాకు నచ్చాయి. 2019 లో మొదటి సారి గురువు వద్ద దీక్ష తీసుకుని, సాధన ప్రారంభించాను.

సాధన ప్రారంభించక ముందు నేను మూడు సార్లు డిప్రెషన్ కు లోనయ్యాను. సాధన ప్రారంభించిన తరువాత, గురువు గారు చెప్పిన జాగ్రత్తలు తీసుకుంటూ, సాధన కొనసాగించాను. తద్వారా నాకు ఆత్మస్థైర్యం పెరిగింది. నేను ప్రస్తుతం శ్రీ విద్యా సాధన లో 7వ మెట్టు వద్ద ఉన్నాను. అమ్మను గురించి తెలుసుకోవాలనే తపన పెరగటం వల్ల, గురువుగారి సూచనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ ముందుకు సాగుతున్నాను.

15 రోజుల పాటు పీఠంలో ఉండి గురువు గారికి సేవ చేసుకునే భాగ్యం నాకు లభించింది. మొదటి సారి గురువు గారిని చూసిన రోజున నాకు ఆనంద బాష్పాలు ఆగకుండా వచ్చేశాయి. వ్యక్తిగతంగా గురువుగారిని చూసిన తరువాత నేను పూర్తిగా మారిపోయాను. గురుమంత్ర దీక్ష తీసుకున్న తరువాత, ఆ గురుమంత్రము యొక్క అర్థమును తెలుసుకుంటూ ఉంటే, నాలోని "నేను" అనే భావన తొలగిపోయి, నేను తిరిగి జన్మించినట్లుగా నాకు అనిపించింది.

పీఠంలో ఉన్న 15 రోజులూ, అక్కడ నిర్వహించబడే పూజలు, నిత్య జీవన విధానము చూసిన తరువాత, నాలో నూతనోత్సాహం వెల్లివిరిసింది. గురుమండల దీక్షకు ముందే నాకు గురుపాదుకలు కూడా లభించాయి.

గురువు నేర్పిన విధానంలో సాధన చేసిన వారికి, ఆధ్యాత్మికతతో బాటు, నేను జీవిస్తున్న ఈ ప్రపంచంలో నేను మమైకం చెంది జీవించే విధానం కూడా అలవడుతుంది.

**శ్రీ మాత్రే నమః**





# గణాధిపత్యము



ఒకసారి, శివుడు తన పరివారంతో కొలువై ఉండగా, గణాధిపత్యం ఎవరికి వప్పజెప్పాలనే చర్చ వచ్చింది. అప్పుడు శివుడు, మూడు లోకములలోని తీర్థముల యందు స్నాన, జపములాచరించి, మూడు సార్లు ప్రపంచానికి ప్రదక్షిణం చేసి, ఎవరైతే ముందుగా నా దగ్గరకు వస్తారో, వారికి గణాధిపత్యము లభిస్తుంది అని చెప్పాడు.

స్కందునికి వాహనం నెమలి. చాలా వేగంగా పరిగెడుతుంది. కానీ గణపతి వాహనం ఎలుకు. అంత వేగంగా పరుగులు తీయలేదు.

స్కందుడు వెంటనే తన నెమలి వాహనం ఎక్కి తీర్థముల యందు స్నాన, జపములాచరించుటకు వేగంగా వెళ్లాడు.
గణపతి తను అంత వేగంగా ప్రయాణించలేనని ఆలోచించి, తనకు ఏదైనా తరుణోపాయం చూపించమని, శివుని ప్రార్థించాడు.

శివుడు నవ్వుతూ, నీవు చదువుకున్న శాస్త్రాలు గుర్తుకు తెచ్చుకో నాయనా తలిదండ్రులను అర్చించి ప్రదక్షిణం చేసినచో, ప్రపంచ ప్రదక్షిణం చేసిన ఫలితం లభిస్తుంది అని చెప్పాడు.

ఆ మాటలు విని, గణపతి సంతోషించి, వెంటనే తన మాతా పితరులగు శివపార్వతులకు కాళ్లు కడిగి, ఉపచార పూజలు చేసి మూడు సార్లు ప్రదక్షిణం చేసి తలిదండ్రుల ఆశీర్వాదం పొందాడు.

అక్కడ స్కందుడు వేగంగా తీర్థ క్షేత్రాలను దర్శించడానికి వెళ్లాడు. అయితే, గణపతి మాతా పితరులకు చేసిన పూజ, ప్రదక్షిణముల కారణంగా, స్కందుడు ఏ తీర్థంలో స్నానం చేయడానికి వెళ్లినా, అదే తీర్థంలో గణపతి స్నాన, జపాలు పూర్తి చేసుకుని వస్తూ కనిపించాడు. ఇలా ప్రతి చోటా జరిగింది. అతి త్వరగా ప్రపంచ ప్రదక్షిణములు పూర్తి చేసుకుని కైలాసానికి తిరిగి వచ్చిన స్కందునికి, శివుని పాదముల వద్ద కూర్చుని ఉన్న గణపతి కనిపించాడు.



స్కందుడు తన ఓటమిని అంగీకరించాడు. గణపతి గణాధిపతి అయ్యాడు.

ఈ కథ లోని సారాంశము:

తలిదండ్రుల సేవ చేసిన వారికి మంచి ఫలితములు లభిస్తాయి.

తలిదండ్రులను సరిగా చూసుకొనకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించే వారికి పుట్టగతులు ఉండవు.

కనుక తలిదండ్రుల సేవ చేసుకుంటూ వారిని ప్రేమగా చూసుకుంటూ ఉండాలి.

# మంచి అలవాట్లు (2)

స్నానం చేసేటప్పుడు ఒక శ్లోకం గానీ, స్తోత్రం గానీ చెబుతూ చేస్తే ఆరోజంతా చైతన్యవంతంగా ఉంటారు.



# గురువాణి

బాలల విభాగము

సంపుటి -1 సంచిక -2


**శ్లో || పిత్రోశ్చ పూజనం కృత్వా - ప్రక్రాంతించ కరోతియ :**
**తస్యవై పృథివీజన్యం - ఫలం భవతి నిశ్చితం ||**



పుత్రుడు మాతా పితరులను పూజించి ప్రదక్షిణము,
చేసిన యెడల భూప్రదక్షిణము చేసిన పుణ్యము లభించును.
ఇది నిశ్చయము.

- శివమహా పురాణము

# శ్రీవిద్య తరగతుల వివరాలు



## జూలై నెల తరగతులు

### మాడ్యూల్ 1 & 2

ఇంగ్లీష్: 14th, 15th & 16th జూలై, 5 pm - 9 pm.
తెలుగు: 21st, 22nd & 23rd జూలై, 5 pm - 9 pm.

# జూన్ నెలలో శ్రీవిద్యా జ్ఞాన పీఠం కార్యక్రమాలు



## జూన్ 14 - యోగినీ ఏకాదశి

జ్యేష్ఠ బహుళ ఏకాదశి నాడు యోగినీ ఏకాదశి. ఈ యోగినీ ఏకాదశి నాడు ఉపవాసం చేసి, ఆ శ్రీహరిని ధ్యానిస్తే, సర్వ పాపాలూ తొలగి పోతాయి.88000 మంది బ్రాహ్మణులకు అన్నదానం చేసిన ఫలితం లభిస్తుంది. యోగినీ ఏకాదశి వ్రతం చేసినచో, దీర్ఘ కాలిక రోగముల నుండి విముక్తి లభిస్తుంది. చర్మ రోగాలను హరింపజేస్తుంది. యోగినీ ఏకాదశి మహిమ గురించి స్వయంగా శ్రీకృష్ణుడే యుధిష్ఠిరునికి చెప్పినట్లుగా బ్రహ్మ వైవర్త పురాణం చెబుతున్నది.



## జూన్ 19 నుండి 27 వరకు - వారాహీ నవరాత్రులు

ఆషాఢ శుద్ధ పాడ్యమి తిథి నుండి తొమ్మిది రోజుల పాటు వారాహీ అమ్మవారి నవరాత్రులు నిర్వహిస్తారు. ఈ తొమ్మిది రోజూల పాటు, నిత్యపూజతో పాటు గురువు గారి వద్ద దీక్ష తీసుకున్న వారాహీ మూలమంత్ర జపం, తర్పణాలు, హోమములు నిర్వహిస్తారు. ఇంకా చేయగలిగిన వారు నిర్ణీత సంఖ్యలో జపము, తర్పణములు హోమము, మార్జనము, బ్రాహ్మణ భోజనము అనే పద్ధతిలో పురశ్చరణ చేయవచ్చును.

## జూన్ 23 - స్కంద పంచమి / జూన్ 24 - స్కంద షష్టి



ఆషాఢ శుద్ధ పంచమి మరియు షష్టి తిథులలో స్కంద పంచమి మరియు స్కంద షష్టి పూజలు చేస్తారు. కుమారస్వామి అవతరించింది ఆషాఢమాసంలోని షష్టి తిథినాడే అని కొందరి నమ్మకం. అందుకే ఆ రోజుని కుమారషష్టి పేరుతో ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. కుమారస్వామి ఆరు ముఖాలతో అవతరించాడు కాబట్టి ఆయనను షణ్ముఖుడు అని పిలుస్తారు. అందుకే ఆయనకు షష్టి తిథి అంటే చాలా ఇష్టం. ఇక ఆషాఢమాసంలో తను పుట్టిన రోజైన కుమారషష్టి అంటే మరీ ఇష్టం. కుమారషష్టిని రెండు రోజులపాటు ఘనంగా చేసుకుంటారు. ఆ ముందు రోజుని స్కందపంచమిగా పిలుస్తారు. ఈ పంచమి రోజున ఉపవాసం ఉండి, కుమారషష్టి రోజున స్వామిని పూజిస్తే మంచి ఫలితం ఉంటుంది. ఈ రెండురోజుల్లో వల్లీదేవసేన సమేతంగా ఉన్నా స్వామి ఆలయానికి వెళ్ళి దర్శించుకుంటే సంతానం కలిగి తీరుతుంది. ఈ రోజుల్లో స్వామికి అభిషేకం చేయించినా, సుబ్రహ్మణ్యాష్టకాన్ని చదువుకున్నా కూడా ఆయన అనుగ్రహం లభిస్తుంది. వీలైతే మనకి దగ్గరలో ఉన్న నాగరాళ్లు లేదా పుట్ట దగ్గర చిమ్మిలి ప్రసాదాన్ని ఉంచి పాలు పోసినా మంచిదే!

# జూన్ నెలలో శ్రీవిద్యా జ్ఞాన పీఠం కార్యక్రమాలు



## జూన్ 29 - శయన ఏకాదశి ( తొలి ఏకాదశి)

ఆషాఢమాసము శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలిఏకాదశిగా పరిగణిస్తారు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు.

సతీ సక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలిఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి, రాత్రికి జాగారం చేసి, మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని నమ్మకం. ఆ రోజు యోగనిద్రకు ఉపక్రమించే విష్ణువు మళ్ళీ నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడంటారు.

ఈ ఏకాదశిని పద్మఏకాదశిగా కూడా పిలుస్తారు. ఈ యోగ నిద్ర అనేది భూమి పై రాత్రి సమయాలు పెరుగుతాయి అన్నదానికి సూచన.తద్వారా ప్రజలలో నిద్రా సమయాలు పెరుగుతాయి. భవిష్యోత్తరపురాణంలో కృష్ణుడు ధర్మరాజుకు ఈ ఏకాదశి మహత్యం వివరించాడని ఉంది. దానిని ఉత్థాన ఏకాదశి అంటారు. ఆ తర్వాత రోజు వచ్చే ద్వాదశినే క్షీరాబ్ధి ద్వాదశి అంటారు. ఈ నాలుగు నెలల కాలాన్నీ పవిత్రంగా పరిగణించి అందరూ చాతుర్మాస్యదీక్ష చేసేవారు. తాళజంఘుడు అనే రాక్షసుని కుమారుడగు మురాసురునితో యుద్ధంలో గెలవలేక అలసిపోయిన విష్ణువు, తన శరీరము నుంచి జనింపజేసిన కన్యక నే "ఏకాదశి" అంటారు. ఏకాదశీ వ్రతాన్ని ఆచరించే రుక్మాంగదుడు- మోహిని రూపంలో వచ్చి ఏకాదశిపూట పొందుకోరిన రంభను తిరస్కరించాడట.

ప్రస్తుతం మఠాధిపతులూ, సన్యాసం తీసుకున్నవారు మాత్రమే ఈ వ్రతాన్ని ఆచరిస్తున్నారు. చతుర్మాస్యదీక్ష చేపట్టినవారు నాలుగునెలలపాటు ప్రయాణాలు చేయరు. కామ క్రోధాదులను విసర్జిస్తారు. ఆహారం విషయంలో కొన్ని నిషేధాలు పాటిస్తారు. జొన్న పేలాలు బెల్లం కలిపి దంచి పిండి చేస్తారు. రైతులు ఆరోజున కచ్చితంగా పేలపిండి తింటారు. ఏకాదశినాడు ఉపవాస నియమం లోకంలో స్థిరపడింది.

# శ్రీవిద్యా జ్ఞాన పీఠంలో జరిగిన కార్యక్రమలు



హైదరాబాద్‌లో గురూజీ అధ్వర్యంలో పూజ



పీఠంలో మంత్ర దీక్ష



అమ్మ పుట్టినరోజు సందర్భంగా



మాధవి మరియు జగదీష్ గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారిని ఆశీర్వదిస్తున్న గురూజీ & అమ్మ



గురూజీ నుండి శ్రీచక్రాన్ని అందుకున్న శిష్యుడు

# గురువాణి

కాల నిర్ణయ పట్టిక





శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

గ్రీష్మ ఋతువు **జ్యేష్ఠ మాసము**

# MAY-JUNE

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>భాను (ఆది)<br>రాహు సా.4.30 ల 6.00<br>సొ.దు. 4.25 ల 5.13 | ● **18** ౨౭<br>1 అమావాస్య ఉ.8.55<br>మృగశిర సా.5.25<br>అమృ ఉ.8.9 ల 9.50<br>రా.వ.2.25 ల 4.8 | **21** ౩౦<br>విదియ రా.9.5<br>రోహిణి ఉ.8.29<br>అమృ రా.12.33 ల 2.15<br>ప.వ.2.24 ల 4.5 | **28** ౬<br>అష్టమి ఉ.7.5<br>పుబ్బ రా.12.00<br>అమృ సా.4.57 ల 6.42<br>ఉ.వ. 6.23 ల 8.09 | ○ **4** ౧౩<br>m పూర్ణిమ ప.9.7<br>జ్యేష్ఠ రా.4.38<br>అమృ రా.8.5 ల 9.38<br>ప.వ.10.46ల 12.19 | **11** ౨౦<br>అష్టమి ప.3.37<br>పూర్వాభాద్ర సా.6.11<br>అమృ ప.10.40 ల 12.10<br>రా.వ.3.16 ల 4.47 |
| **MON**<br>ఇందు (సోమ)<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 | | **22** ౩౧<br>తదియ రా.10.1<br>మృగశిర ప.9.53<br>అమృ రా.12.56 ల 2.39<br>రా.వ.6.54ల 8.38 | **29** ౭<br>నవమి ఉ.8.46<br>ఉత్తర రా.2.4<br>అమృ రా.6.14 ల 7.58<br>ఉ.వ. 7.49 ల 9.33 | **5** ౧౪<br>బ.పాడ్యమి ఉ.7.35<br>మూల రా.3.31<br>అమృ రా.9.24ల 10.55<br>ప.వ.12.15 ల 1.46<br>రా.వ.1.58 ల 3.31 | **12** ౨౧<br>నవమి ప.1.32<br>ఉత్తరాభాద్ర సా.4.55<br>అమృ ప.12.21ల 1.52<br>తె.వ. 4.26 ల 5.58 |
| **TUE**<br>భౌమ(మంగళ)<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | | **23** జ్యే౧<br>చవితి రా.11.25<br>ఆర్ద్ర ప.11.42<br>అమృతం లేదు<br>రా.వ.12.48ల 2.33 | **30** ౮<br>దశమి ప.10.2<br>హస్త రా.3.44<br>అమృ రా.9.19 ల 11.2<br>ప.వ. 11.3 ల 12.46 | **6** ౧౫<br>విదియ ఉ.5.42 తదియ<br>రా.3.39 పూర్వాషాఢ రా.2.10<br>అమృ రా.9.38 ల 11.9<br>ప.వ. 12.34 ల 2.5 | **13** ౨౨<br>దశమి ప.11.44<br>రేవతి సా.3.58<br>అమృ ప.1.38ల 3.10<br>ఉ.వ. 5.58 వరకు |
| **WED**<br>సౌమ్య(బుధ)<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | | **24** ౨<br>పంచమి రా.1.9<br>పునర్వసు ప.1.54<br>అమృ ప.11.17 ల 1.2<br>రా.వ. 10.43ల 12.29 | **31** ౯<br>ఏకాదశి ప.10.50<br>చిత్ర తె.4.50<br>అమృ రా.10.8 ల 11.48<br>ప.వ.12.6 ల 1.46 | **7** ౧౬<br>చవితి రా.1.17<br>ఉత్తరాషాఢ రా.12.37<br>అమృ రా.6.37 ల 8.7<br>ఉ.వ.9.38 ల 11.8<br>తె.వ. 4.20 ల | **14** ౨౩<br>ఏకాదశి ప.10.17<br>అశ్విని సా. 3.21<br>అమృ ఉ.8.19 ల 9.52<br>ప.వ. 11.26ల 12.59<br>రా.వ.12.52ల 2.27 |
| **THU**<br>బృహస్పతి(గురు)<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>పు.దు. 2.48 ల 3.36 | | **25** ౩<br>షష్ఠి రా.3.8<br>పుష్యమి సా.4.22<br>అమృ ప.9.19 ల 11.5<br>వర్జ్యము లేదు | జ్యేష్ఠ శుక్ల **1** ౧౦<br>ద్వాదశి ప.11.9<br>స్వాతి తె.5.22<br>అమృ రా.8.22 ల 10.0<br>ప.వ. 10.33 ల 12.11 | **8** ౧౭<br>పంచమి రా.10.49<br>శ్రవణం రా.10.59<br>అమృ ప.1.17 ల 2.46<br>ఉ.వ.5.49 వరకు<br>రా.వ. 2.42 ల 4.11 | **15** ౨౪<br>ద్వాదశి ప.9.13<br>భరణి ప.3.9<br>అమృ ప.10.24 ల 11.59<br>రా.వ.3.16 ల 4.53 |
| **FRI**<br>భృగు (శుక్ర)<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | | **26** ౪<br>సప్తమి తె.5.12<br>ఆశ్రేష సా.7.0<br>అమృ సా.5.13 ల 7.00<br>ఉ.వ. 6.34 ల 8.20 | **2** ౧౧<br>త్రయోదశి ప.10.57<br>విశాఖ పూర్తి<br>అమృ రా.8.39 ల 10.16<br>ప.వ.11.0 ల 12.36 | **9** ౧౮<br>షష్ఠి రా.8.20<br>ధనిష్ఠ రా.9.17<br>అమృ ప.11.37 ల 1.6<br>రా.వ. 3.59 ల 5.29 | **16** ౨౫<br>త్రయోదశి ఉ.8.37<br>కృత్తిక ప.3.24<br>అమృ ప.12.57 ల 2.34<br>వర్జ్యము లేదు |
| **SAT**<br>స్థిర (శని)<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **20** ౨౯<br>జ్యేష్ఠశుక్ల పాడ్యమి రా.8.36<br>కృత్తిక ఉ.7.38<br>అమృ ఉ.6.48 వరకు<br>పునరమృ తె.5.10 ల<br>రా.వ. 12.12 ల 1.51 | **27** ౫<br>అష్టమి పూర్తి<br>మఘ రా.9.36<br>అమృ రా.6.56 ల 8.42<br>ఉ.వ. 8.17 ల 10.4 | **3** ౧౨<br>చతుర్దశి ప.10.15 విశాఖ ఉ.5.31<br>అనూరాధ తె.5.20<br>అమృ రా.7.0 ల 8.35<br>ప.వ. 9.29 ల 11.4 | **10** ౧౯<br>సప్తమి సా.5.54<br>శతభిషం రా.7.40<br>అమృ ప.12.56 ల 2.25<br>రా.వ. 1.40 ల 3.10 | **17** ౨౬<br>చతుర్దశి ఉ.8.31<br>రోహిణి సా.4.11<br>అమృ ప.12.51 ల 2.30<br>ఉ.వ.7.54ల 9.33<br>రా.వ.10.4 ల 11.45 |

**పండుగలు**

మే

25 రోహిణికార్తె రా. 1.36

31 నిర్జల ఏకాదశీ

జూన్

1 రామలక్ష్మణ ద్వాదశీ

4 శ్రీవైష్ణవ నృశింహజయన్తి విద్యారణ్య భారతీస్వామి వారి జయంతి సావిత్రి వ్రతం

7 సంకటహర చతుర్థీ

8 మృగశిరకార్తె రా. 1.8

14 యోగినీ ఏకాదశీ

15 శ్రీకూర్మ జయంతి మిథున సంక్రమణం రా. 1.21

16 మాస శివరాత్రి




శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

గ్రీష్మ ఋతువు **ఆషాఢ మాసము**

# JUNE-JULY

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>**భాను (ఆది)**<br>రాహు సా.4.30 ల 6.00<br>సా.దు. 4.25 ల 5.13 |  | **25** ౩<br>సప్తమి రా.8.26<br>పుబ్బ ఉ.7.24<br>అమృ రా.1.41 ల 3.25<br>ప.వ.3.14 ల 4.58 | **2** ౧౦<br>చతుర్దశీ రా.7.23<br>జ్యేష్ఠ ప.12.38<br>ప.వ. 10.6 ల 11.38<br>రా.వ.8.18 ల 9.50 | **9** ౧౭<br>సప్తమి రా.1.12<br>ఉత్తరాభాద్ర రా.1.4<br>అమృ రా.8.32 ల 10.2<br>ప.వ. 11.29 ల 12.59 | **16** ౨౪<br>చతుర్దశీ రా.9.16<br>ఆర్ద్ర రా.2.36<br>అమృ ప.3.53 ల 5.36<br>ఉ.వ. 9.54 ల 11.36 |
| **MON**<br>**ఇందు (సోమ)**<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 | **19** ౨౮<br>ఆషాఢశుక్ల పాడ్యమి ప.9.49<br>ఆర్ద్ర రా. 7.10<br>అమృ ఉ.8.25 ల 10.8<br>వర్జ్యము లేదు | **26** ౪<br>అష్టమి రా.9.46<br>ఉత్తర ప.9.31<br>అమృ తె.4.47ల<br>రా.వ. 6.30 ల 8.13 | ○ **3** ౧౧<br>m పూర్ణిమ సా.5.32<br>మూల ప.11.40<br>అమృ ఉ.5.30 ల 7.2<br>రా.వ. 8.45 ల 10.16 | **10** ౧౮<br>అష్టమి రా.11.23<br>రేవతి రా 12.3<br>అమృ రా.9.43 ల 11.15<br>ప.వ. 12.32 ల 2.4 | ● **17** ౨౫<br>1 అమావాస్య రా.10.32<br>పునర్వసు తె.4.36<br>అమృ రా.1.59 ల 3.43<br>ప.వ. 3.35 ల 5.19 |
| **TUE**<br>**భౌమ(మంగళ)**<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | **20** ౨౯<br>విదియ ప.11.10<br>పునర్వసు రా.9.17<br>అమృ సా.6.40 ల 8.24<br>ఉ.వ.8.13 ల 9.57 | **27** ౫<br>నవమి రా.10.34<br>హస్త ప.11.14<br>అమృ ఉ.6.30 వరకు<br>రా.వ. 7.38 ల 9.19 | **4** ౧౨<br>బ.పాడ్యమి సా.3.23<br>పూర్వాషాఢ ప.10.24<br>అమృ ఉ.5.51 ల 7.22<br>పునరమృ రా.2.54ల 4.24<br>సా.వ.5.54 ల 7.24 | **11** ౧౯<br>నవమి రా.9.50<br>అశ్విని రా.11.17<br>అమృ సా.4.19 ల 5.52<br>రా.వ. 7.25 ల 8.57 | |
| **WED**<br>**సౌమ్య(బుధ)**<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | **21** ౩౦<br>తదియ ప.12.52<br>పుష్యమి రా.11.43<br>అమృ సా.4.40 ల 6.26<br>ఉ.వ. 6.5 ల 7.51 | **28** ౬<br>దశమి రా.10.56<br>చిత్ర ప.12.29<br>అమృ ఉ.5.44 ల 7.25<br>పునరమృ తె.4.9 ల<br>రా.వ.6.15 ల 7.54 | **5** ౧౩<br>విదియ ప.1.5<br>ఉత్తరాషాఢ ఉ.8.56<br>అమృ రా.9.36 ల 11.6<br>ప.వ. 12.39ల 2.9 | **12** ౨౦<br>దశమి రా.8.46<br>భరణి రా.11.1<br>అమృ రా.6.15 ల 7.50<br>ఉ.వ.8.46 ల 10.20 | |
| **THU**<br>**బృహస్పతి(గురు)**<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>పు.దు. 2.48 ల 3.36 | **22** ౩౧<br>చవితి ప.2.47<br>ఆశ్రేష రా.2.19<br>అమృ రా.12.32 ల 2.19<br>ప.వ.1.53ల 3.40 | **29** ౭<br>ఏకాదశీ రా.10.43<br>స్వాతి ప.1.13<br>అమృ ఉ.5.48 వరకు<br>పునరమృ తె.4.34 ల<br>రా.వ.6.52 ల 8.29 | **6** ౧౪<br>తదియ ప.10.38<br>శ్రవణం ఉ.7.19<br>అమృ రా.7.57 ల 9.26<br>ప.వ. 11.2 ల 12.31 | **13** ౨౧<br>ఏకాదశీ రా.8.6<br>కృత్తిక రా.11.7<br>అమృ రా.8.42 ల 10.18<br>ప.వ. 11.4 ల 12.40 | |
| **FRI**<br>**భృగు (శుక్ర)**<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | **23** ఆషా ౧<br>పంచమి సా.4.49<br>మఖ సా.4.58<br>అమృ రా.2.17ల 4.4<br>ప.వ. 3.38 ల 5.24 | **30** ౮<br>ద్వాదశీ రా.10.4<br>విశాఖ ప.1.29<br>అమృ ఉ.6.11 వరకు<br>పునరమృ రా.2.57 ల 4.32<br>సా.వ. 5.26 ల 7.1 | **7** ౧౫<br>చవితి ఉ.8.9 ధనిష్ఠ ఉ.5.38<br>శతభిషం రా.3.56<br>అమృ రా.9.15 ల 10.44<br>ప.వ.12.19 ల 1.48 | **14** ౨౨<br>ద్వాదశీ రా.8.2<br>రోహిణి రా.11.51<br>అమృ రా.8.32 ల 10.11<br>ప.వ. 3.36 ల 5.14 | |
| **SAT**<br>**స్థిర (శని)**<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **24** ౨<br>షష్ఠి సా.6.45<br>పుబ్బ పూర్తి<br>అమృ రా.12.19ల 2.4<br>ప.వ. 1.45 ల 3.31 | ఆషాఢ శుక్ల **1** ౯<br>త్రయోదశీ రా.8.54<br>అనూరాధ ప.1.16<br>అమృ రా.4.4 ల 5.37<br>సా.వ.6.43 ల 8.16 | **8** ౧౬<br>పంచమి ఉ.5.43<br>షష్ఠి రా.3.21<br>అమృ రా.6.54ల 8.24<br>ప.వ.9.55 ల 11.25 | **15** ౨౩<br>త్రయోదశీ రా.8.21<br>మృగశిర రా.12.55<br>అమృ ప.3.43 ల 5.24<br>ఉ.వ. 5.42 ల 7.22 | |

## పండుగలు

**జూన్**

19 ఆషాఢ మాస స్నానారంభం
వారాహీ నవరాత్రారంభం
22 ఆరుద్ర కార్తె రా. 2.4
23 స్కంద పంచమి
24 కుమార షష్ఠీ
28 మహాలక్ష్మీ వ్రతారంభం
29 శయన ఏకాదశి (తొలి ఏకాదశీ), బక్రీద్
30 చాతుర్మాస్య వ్రతారంభం
వాసుదేవ ద్వాదశీ

**జూలై**

1 శని త్రయోదశీ
2 శివ పవిత్రార్చనం
3 గురు పూర్ణిమ
ఆషాఢ పూర్ణిమ
5 పార్వతీ సుమంగళీ పూజ
6 సంకట హర చతుర్థి
పునర్వసుకార్తె రా. 3.49
13 కామికా ఏకాదశీ
15 మాస శివరాత్రి
17 కర్కాటక సంక్రమణం
దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభం
సర్వ అమావాస్య

## సూక్తి

హనుమంతుల వారికి ప్రీతికరమైన సింధూరము త్యాగానికి ప్రతీక. పక్కవారికి ఉపయోగపడటం కోసం నిన్ను నీవు త్యాగం చేసుకోవడమే నిజమైన త్యాగము, స్వామి వారికి ఇష్టమైనది.

~ శ్రీ గురు కరుణామయ



guruvaani


Srividya Learning Centre
#69, 6th Cross Street,
Girinagar Phase I, Bengaluru,
KA 560085, India.

srimeru999@gmail.com
+91 8088256632
www.srimeru.org


Guruvaani is a Digital monthly newsletter published in English & Telugu by Srividya Learning Centre.